


RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక



విలేకరులు కావలెను

తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువత యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం

న్యూస్ వార్ దిన పత్రిక

నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.

94409 91979



నల్లగొండ | epaper.news war.com | మంగళవారం 9, జూన్ 2026 | సంపుటి :16 సంచిక :69 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00




## ఢిల్లీలో భారీ ఈదురుగాలులు.. మూడు విమానాల ధ్వంసం..

ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో ఆదివారం సాయంత్రం ప్రకృతి ఒక్కసారిగా ప్రకోపించింది. అకస్మాత్తుగా వీచిన బలమైన ఈదురు గాలులు, భారీ వర్షం కారణంగా విమానాశ్రయంలోని స్టెప్స్ లాడర్ వేగంగా విమానాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎయిర్ ఇండియాకు చెందిన మూడు నారోబాడీ (ఎయిర్‌బస్ ఏ320) విమానాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

2



## రాజ్యసభకు టీఎంసీ ఎంపీ రాజీనామా, కేంద్ర మంత్రిని కలిసిన 11 మంది

తృణమూల్ కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు మరింత తీవ్రమయ్యాయి. ఆ పార్టీ ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి సోమవారంనాడు రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకుంటున్నట్టు ప్రకటించారు. పార్టీని వీడుతున్నట్టు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి ఆయన లేఖ రాశారు. మరో ఎంపీ కోయల్ మల్లిక్ కూడా తన రాజ్యసభ స్థానానికి రాజీనామా చేయనున్నట్టు ప్రచారం జరుగుతోంది.

2



## భారత్ వద్ద 190 అణ్వా యుధాలు.. పాకిస్థాన్ దగ్గర ఎన్ని ఉన్నాయంటే..

భారతదేశం తన అణ్వాయుధాల నిల్వలను క్రమంగా పెంచుకుంటోంది. ప్రస్తుతం భారత్ వద్ద 190 అణ్వాయుధాలు ఉన్నాయి. భారత్ గతేడాది 180 అణ్వాయుధాలను కలిగి ఉండగా, ఈ ఏడాది మరో పదింటిని జోడించింది.

2



2

## హైదరాబాద్‌లో అదృశ్యమైన బీటెక్ విద్యార్థి మృతి



## మోదీ పాలనలో రాజ్యాంగంపై
# దాడులు పెరిగాయి

- మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడింది
- బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష
- దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉంది
- పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయి
- ఎంఎస్ఎమ్ఈ రంగం తీవ్ర సంక్షోభం
- సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలి
- అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే

వివరాలు 2లో..

ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ( చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. ఈరోజు (సోమవారం) ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు.




## కేసీఆర్ మాట్లాడిన మాటలే సీఎం
# మాట్లాడారు.. అందులో తప్పేముంది?: యెన్నం



2

బీఆర్ఎస్ పార్టీలోని అగ్రనేతల వైఖరిని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరోసారి ఎండగట్టారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎల్పీ మీడియా హాల్‌లో యెన్నం శ్రీనివాస్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటారు.. మూసీ అభివృద్ధి వద్దంటారని పేర్కొన్నారు. అసలు ఇలాంటి ప్రతిపక్షాన్ని తానెప్పుడూ చూడలేదన్నారు. మీ భవిష్యత్తు మీకూ అర్థమవుతుందా? అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లను ఆయన సూటిగా ప్రశ్నించారు.



2

## నాంపల్లి పరిసరాల్లో ట్రాఫిక్ డైవర్షన్: సీపీ సజ్జనార్

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో
# ఎబోలా అలర్ట్..



2

### స్క్రీనింగ్ కట్టుదిట్టం: మంత్రి దామోదర్

ఎబోలాపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నామని తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఎబోలాపై శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో స్క్రీనింగ్, సర్వైలెన్స్ మరింత కట్టుదిట్టం చేశామని పేర్కొన్నారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై 21 రోజుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

## ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్
# నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం: భట్టి విక్రమార్క



2

అంబేద్కర్ భవన స్థలంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. దీనికోసం రూ.110 కోట్లు బడ్జెట్‌లో కేటాయించి, మంజూరు చేశామని పేర్కొన్నారు. 12 అంతస్తులో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి కలెక్టర్ ప్రియాంక అలా సందర్శించారు.

## దేశంలో 60 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు.. హర్దీప్ సింగ్ పురీ

**న్యూఢిల్లీ:**

హోర్ముజ్ జలసంధి మూసి ఉంచినప్పటికీ దేశంలో ఇంధన నిల్వలకు ఢోకా లేదని, 30 నుంచి 60 రోజుల వరకూ సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ (ఝతీసవవజూ ాఱఅస్త్రష్ట్రాబతీఱ) తెలిపారు. అయితే పశ్చిమాసియాలో యుద్ధ సంక్షోభం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.సోమవారంనాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ... 'మరో 30 రోజులు హోర్ముజ్ జల సంధి మూతపడే ఉంటే ఏం జరుగుతుంది? దేశీయంగా మనకు తగినన్ని నిల్వలు ఉన్నాయి. 60-60-60 అని చెప్పగలను. అంటే 60 రోజులకు సరిపడా క్రూడాయిల్, నేచురల్ గ్యాస్, ఎల్‌పీజీ నిల్వలు ఉన్నాయి' అని హర్దీప్ సింగ్ పురీ చెప్పారు. స్వల్పకాలిక అంతరాయాలను భాగస్వామ్య దేశాల సపోర్ట్‌తో అధిగమించేందుకు అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు తమ వద్ద ఉన్నాయని అన్నారు.

# మోదీ పాలనలో రాజ్యాంగంపై దాడులు పెరిగాయి

మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడింది

బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష

దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉంది

పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయి

ఎంఎస్ఎమ్ఈ రంగం తీవ్ర సంక్షోభం

సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలి

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే



ఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ( చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. ఈరోజు (సోమవారం) ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు. ఉద్యోగాల కల్పనకు అవసరమైన పెట్టుబడులు దేశానికి రావడం లేదని పేర్కొన్నారు. పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగు తున్నాయని తెలిపారు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ా×=)తో లక్షలాది మంది ప్రజలు ఓటు హక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్ఎమ్ఈ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. మోదీ ప్రభుత్వంలో పరీక్షల నిర్వహణ వైఫల్యాలతో యువత నష్టపోతున్నారని ఖర్గే చెప్పుకొచ్చారు. మూడేళ్ల క్రితం ఇండియా కూటమి ఏర్పడిందని, పార్లమె ంటులో ఇటీవల దాని బలం ఏంటో అధికార పక్షం రుచి చూసిందన్నారు. లోక్‌సభలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లును ఓడించేందుకు ఈ ఏడాది ఏప్రిల్ 17న కూటమి పార్టీలు దృఢంగా ఏకమయ్యాయని ఖర్గే ప్రశంసించారు. ఇప్పుడు ఆ స్ఫూర్తిని మరింత బలోపేతం చేసుకుని ముందుకు సాగాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కీలక సమావేశానికి 23 ప్రతిపక్ష పార్టీల నేతలు హాజరయ్యారు. వారిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, మమతా బెనర్జీ, దీపాంకర్ భట్టాచార్య, మెహబూబా ముఫ్తీ, సుప్రియా సూలే, ట్రివన్ థోల్ తదితరులు ఉన్నారు. అయితే, కీలక భాగస్వాములైన డీఎంకే, ఆప్ పార్టీలు మాత్రం సమావేశానికి దూరంగా ఉన్నాయి.

## ఢిల్లీలో భారీ ఈదురుగాలులు.. మూడు విమానాల ధ్వంసం..

న్యూఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో ఆదివారం సాయంత్రం ప్రకృతి ఒక్కసారిగా ప్రకోపించింది. అకస్మాత్తుగా వీచిన బలమైన ఈదురు గాలులు, భారీ వర్షం కారణంగా విమానాశ్రయంలోని స్టెప్స్ లాడర్ వేగంగా విమానాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎయిర్ ఇండియాకు చెందిన మూడు నారోబాడీ (ఎయిర్‌బస్ ఏ320) విమానాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అయితే, ఈ ఘటన జరిగిన సమయంలో విమానాల్లో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. ఆదివారం సాయంత్రం సుమారు 4:40 గంటల ప్రాంతంలో టెర్మినల్-2 సమీపంలోని విమానాల పార్కింగ్ బేల వద్ద ఈ సంఘటన జరిగింది. అంతవరకూ సాధారణంగా ఉన్న వాతావరణం నిమిషాల వ్యవధిలోనే మారిపోయింది. అకస్మాత్తుగా వీచిన భారీ గాలులు, తుపాను దాటికి ఎయిర్ ఇండియా, ఇండిగో సంస్థలకు చెందిన స్టెప్స్ లాడర్ విమనాలపైకి దూసుకెళ్లింది. చూస్తుండగానే పార్క్ చేసి ఉన్న ఎయిర్‌బస్ ఏ320 విమానాలను ఢీకొట్టింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## రాజ్యసభకు టీఎంసీ ఎంపీ రాజీనామా, కేంద్ర మంత్రిని కలిసిన 11 మంది ఎంపీలు

న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు మరింత తీవ్రమయ్యాయి. ఆ పార్టీ ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి సోమవారంనాడు రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకుంటున్నట్టు ప్రకటించారు. పార్టీని వీడుతున్నట్టు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి ఆయన లేఖ రాశారు. మరో ఎంపీ కోయల్ మల్లిక్ కూడా తన రాజ్యసభ స్థానానికి రాజీనామా చేయనున్నట్టు ప్రచారం జరుగుతోంది. టీఎంసీ సీనియర్ నేతల్లో ఒకరైన సుఖేందు రాజీనామా అనంతరం ఆ పార్టీలో వేగంగా రాజకీయ సమీకరణలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా సుఖేందును 11 మంది టీఎంసీ లోక్‌సభ ఎంపీలు న్యూఢిల్లీలో కలుసుకున్నారు. టీఎంసీ చీలక వర్గంగా ఏర్పడేందుకు గల అవకాశాలపై ఎంపీలంతా చర్చించినట్టు తెలుస్తోంది. అయితే చర్చలు ఇంకా కొలిక్కి రాలేదని చెబుతున్నారు.

### కేంద్ర మంత్రి, సీఎం సువేందును కలిసిన ఎంపీలు

కాగా, టీఎంసీకి రాజీనామా చేసిన సుఖేందు శేఖర్, మరో 11 మంది టీఎంసీ ఎంపీలు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను న్యూఢిల్లీలో కలుసుకున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సువేందు అధికారి కూడా పాల్గొన్నారని తెలుస్తోంది. హాజరైన 11 మంది టీఎంసీ లోక్‌సభ ఎంపీల్లో హౌరా ఎంపీ ప్రసూన్ బెనర్జీ, బర్ధమాన్ పూర్బ ఎంపీ షర్మిలా సర్కార్, బంకురా ఎంపీ అరూప్ చక్రవర్తి, ఝూగ్రామ్ ఎంపీ కలిపాడా సోరెన్, కూచ్ బెహర్ ఎంపీ జగదీష్ చంద్ర బసునియా, బరాసత్ ఎంపీ కాకోలీ ఘోష్ దస్తిదార్, బరాక్‌పోర్ ఎంపీ పార్థ భౌమిక్, ముధురాపూర్ ఎంపీ బాపి హల్దార్, బీర్భూమ్ ఎంపీ శతాబ్ది రాయ్, బోల్‌పూర్ ఎంపీ అసిత్ కుమర్ మల్, మేదినీపూర్ ఎంపీ జూన్ మలియా ఉన్నారు.

### సుఖేందు ఘాటు లేఖ

పార్టీలో విచ్చలవిడిగా పెరిగిపోయిన అవినీతిని తన రాజీనామా లేఖలో సుఖేందు శేఖర్ ప్రస్తవించారు. మహిళల అణిచివేత, విద్య, ఆరోగ్య సంరక్షణ, పరిశ్రమ, ఉపాధి, శాంతిభద్రత లతో సహా పలురంగాల్లో నెలకొన్ని అరాచకరాన్ని ప్రజలు తిరస్కరించినట్టు పేర్కొన్నారు. బెంగాల్ చరిత్రలో తొలిసారి ఓటర్లుకు బీజేపీకి భారీ విజయాన్ని అందించారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు దిశగా కొత్త ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించిందన్నారు. ఢిల్లీలో సోమవారంనాడు జరిగిన 'ఇండియా' కూటమి సమావేశంలో మమతాబెనర్జీ పాల్గొన్న సమయంలో ఈ కీలక పరిణామాలు చేటుచేసుకున్నాయి.

## భారత్ వద్ద 190 అణ్వాయుధాలు.. పాకిస్థాన్ దగ్గర ఎన్ని ఉన్నాయంటే..

న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

భారతదేశం తన అణ్వాయుధాల నిల్వలను క్రమంగా పెంచుకుంటోంది. ప్రస్తుతం భారత్ వద్ద 190 అణ్వాయుధాలు ఉన్నాయి. భారత్ గతేడాది 180 అణ్వాయుధాలను కలిగి ఉండగా, ఈ ఏడాది మరో పదింటిని జోడించింది. మరోవైపు అణ్వాయుధాల విషయంలో భారత్ కంటే పాకిస్థాన్ వెనుకబడి ఉంది. ప్రస్తుతం పాక్ వద్ద 170 అణ్వాయుధాలు ఉన్నాయి. పాక్ కంటే భారత్ దగ్గర 20 అణ్వాయుధాలు ఎక్కువగా ఉన్నాయి.స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తాజాగా ఈ గణాంకాలను వెల్లడించింది. భారత్ ప్రస్తుతం దీర్ఘశ్రేణి క్షిపణుల అభివృద్ధి, సముద్ర ఆధారిత అణు నిరోధక సామర్థ్యాల విస్తరణ, ఆధునిక డెలివరీ వ్యవస్థలపై దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా అగ్ని-వి, కొత్త తరం క్షిపణి వ్యవస్థలు భారత వ్యూహాత్మక బలాన్ని పెంచుతున్నా యని సిప్రీ పేర్కొంది. ఇక, ప్రపంచంలో అత్యధిక అణ్వాయుధాలున్న దేశాలుగా రష్యా (5420), అమెరికా (5042) తొలి రెండు స్థానాల్లో నిలిచాయని సిప్రీ వెల్లడించింది 2026). ఆ తర్వాతి స్థానంలో చైనా (620) ఉంది. ఇక, ఆ తర్వాత ఫ్రాన్స్ (370), బ్రిటన్ (225), ఇజ్రాయెల్ (90), ఉత్తరకొరియా (60) దేశాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అణ్వాయుధాలను కలిగి ఉన్న దేశాలు 9 ఉన్నాయి. ఈ 9 దేశాల వద్ద మొత్తం 12 వేలకు పైగా అణ్వాయుధాలున్నాయి.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎబోలా అలర్ట్..

హైదరాబాద్,

ఎబోలాపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నామని తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఎబోలాపై శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో స్క్రీనింగ్, సర్వైలెన్స్ మరింత కట్టుదిట్టం చేశామని పేర్కొన్నారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై 21 రోజుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈరోజు (సోమవారం) రాష్ట్ర సచివాలయంలో ఎబోలా అప్రమత్తతపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఇద్దరు అనుమానితులకు ఎబోలా నెగిటివ్ వచ్చిందని.. మరోసారి నమూనాల కోసం పరీక్ష చేశామని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో ఐసోలేషన్ సదుపాయాలు సిద్ధం చేశామని వెల్లడించారు. ఎబోలా టెస్టింగ్ కిట్లు అందాయని.. పరీక్షలు ప్రారంభించినట్లు సీసీఎంబీ అధికారులు తెలిపారు. తప్పుడు చిరునామాలు ఇచ్చే ప్రయాణికులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి దామోదర్ హెచ్చరించారు. ఎపిడెమిక్ డిసీజెస్ యాక్ట్ కింద చర్యలు చేపట్టాలని అధికారులను.. మంత్రి ఆదేశించారు. ఫ్రెంచ్, అరబిక్, స్వాహిలి భాషా సిబ్బందిని విమానాశ్రయంలో ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర్ సూచించారు. కాంటాక్ట్ ట్రేసింగ్ కోసం ఆరోగ్యం -- పోలీసు -- ఎయిర్‌పోర్ట్ శాఖలు సమన్వయం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఎబోలా నివారణకు అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజలు ఆందోళన చెందొద్దని.. అపోహలు నమ్మొద్దని చెప్పారు. కేంద్ర ఆరోగ్యశాఖ, ఐసీఎంఆర్ మార్గదర్శకాలతో తమ ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.

## కేసీఆర్ మాట్లాడిన మాటలే సీఎం మాట్లాడారు.. అందులో తప్పేముంది?: యెన్నం

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీలోని అగ్రనేతల వైఖరిని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరోసారి ఎండగట్టారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎల్పీ మీడియా హాల్‌లో యెన్నం శ్రీనివాస్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటారు.. మూసీ అభివృద్ధి వద్దంటారని పేర్కొన్నారు. అసలు ఇలాంటి ప్రతిపక్షాన్ని తానెప్పుడూ చూడలేదన్నారు. మీ భవిష్యత్తు మీకూ అర్థమవుతుందా? అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లను ఆయన సూటిగా ప్రశ్నించారు. అబద్ధాలు ప్రచారం చేసే వారికి గరుడ పురాణంలో శిక్ష ఖరారు చేస్తారన్నారు. హరీశ్ రావు శిక్ష అనుభవించక తప్పదని పేర్కొన్నారు. హెడ్ లైన్స్ కోసం హరీశ్ రావు రాజకీయాలు చేస్తున్నారంటూ ఆయన మండి పడ్డారు.150 మీటర్లకు తుమ్మిడిహెట్టి నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం దానిని పట్టించుకోలేదని ప్రభుత్వ విప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహారాష్ట్ర గవర్నర్‌గా తెలంగాణ బీజేపీ నేత సీహెచ్ విద్యాసాగర్ రావు ఉన్నారని గుర్తు చేశారు. ఆయన్ని కూడా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపయోగించుకోలేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన సమయంలో 600 ఎంజీడీ వాటర్ సప్లై హైదరాబాద్ మహానగరానికి ఉందన్నారు.పదేళ్లలో ఒక్క ఎంజీడీ వాటర్ కూడా హైదరాబాద్‌కు బీఆర్ఎస్ తీసుకు రాలేదని ఆయన చెప్పారు. పాలమూరు - రంగారెడ్డి కెనాల్ నిర్మాణం చేయకుండా 90 శాతం పనులు పూర్తయ్యాయని బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తుందని యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. డీపీఆర్‌లో సగం బడ్జెట్ కూడా ఖర్చు పెట్టకుండా 90 శాతం పనులు చేయడం సాధ్యమా? అని తెలంగాణ ప్రభుత్వ వీప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. భూబకాసురల విష యంలో హైడ్రా.. హిట్లర్ అని యెన్నం శ్రీనివాస్ రెడ్డి అభివర్ణించారు. హిట్లర్ కంటే కఠినంగా ఉంటామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతంలో వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. ఆ సమయంలో బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. నాడు కేసీఆర్ మాట్లాడిన మాటలనే సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని స్పష్టం చేశారు. అందులో తప్పేముందంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ప్రశ్నలు సంధిస్తున్న బీఆర్ఎస్ నేతలకు యెన్నం శ్రీనివాస్ రెడ్డి చురకలంటించారు.

## ప్రతి నియోజకవర్గంలో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం: భట్టి విక్రమార్క

హైదరాబాద్,

అంబేడ్కర్ భవన స్థలంలో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. దీనికోసం రూ.110 కోట్లు బడ్జెట్‌లో కేటాయించి, మంజూరు చేశామని పేర్కొన్నారు. 12 అంతస్తులో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈరోజు (సోమవారం) లోయర్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా సందర్శించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు.ఈ నాలెడ్జ్ సెంటర్ కోసం ప్రభుత్వం రూ. 110 కోట్లు నిధులు కేటాయించిందని.. అందులో ఈరోజు రూ.50 కోట్లు మంజూరు చేశామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ నాలెడ్జ్ సెంటర్ నిరుపేద విద్యార్థులకు శిక్షణ ఇస్తోందని చెప్పుకొచ్చారు. సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు పది అంతస్తుల వరకు ఈ భవన నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఈ నాలెడ్జ్ సెంటర్‌లో శిక్షణ తరగతులు, డిజిటల్ లైబ్రరీ, వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులతో సెమినార్స్ నిర్వహించి విజ్ఞానాన్ని అందరికీ పంచుతామని వివరించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో అంబేడ్కర్ నాలెడ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. లోయర్ ట్యాంక్ బండ్ అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్‌తో పాటు నింబోలి అడ్డలోని ఎస్సీ హాస్టల్ ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. దానికి బాబూ జగ్జీవన్ రామ్ భవన్‌గా నామకరణం చేస్తున్నామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో అదృశ్యమైన బీటెక్ విద్యార్థి మృతి

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి అదృశ్యమైన బీటెక్ విద్యార్థి రాహుల్ ఉదంతం విషాదాంతంగా ముగిసింది. ప్రకాశం జిల్లా సింగరాయకొండ ప్రాంతంలో ఒక బావిలో దూకి అతను ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.సమాచారం ప్రకారం.. జగిత్యాల జిల్లా అయిలాపూర్‌కు చెందిన రాహుల్ హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్నాడు. ఈ నెల మే 27న కాలేజీ సమీపంలో కొంతమంది సీనియర్ విద్యార్థులు అతడిని ర్యాగింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఆ ఘటన జరిగిన రోజే రాహుల్ కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.విద్యార్థి కోసం పోలీసులు, కుటుంబ సభ్యులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా సింగరాయకొండ సమీపంలో విషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. అక్కడ ఓ బావిలో దూకి రాహుల్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ర్యాగింగ్ కారణంగానే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## నాంపల్లి పరిసరాల్లో ట్రాఫిక్ డైవర్షన్: సీపీ సజ్జనార్

హైదరాబాద్:

చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేసినట్లు సీపీ సజ్జనార్ తెలిపారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ రోజు రాత్రి 9 గంటల నుంచి చేప ప్రసాదం పంపిణీ ప్రారంభం కానుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్ ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. ఇప్పటికే దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 25 వేల మంది హైదరాబాద్‌కు చేరుకున్నారని వెల్లడించారు.

### భద్రతా ఏర్పాట్లు

చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెయ్యి మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సీపీ తెలిపారు. భద్రతా చర్యలను గోల్కొండ డీసీపీ చంద్ర మోహన్ పర్యవేక్షిస్తారని చెప్పారు. అలాగే ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నామని వెల్లడించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఐదు అంబులెన్సులను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి వివిధ భాషల్లో సూచనలు, సమాచారాన్ని అందిస్తున్నామని చెప్పారు.

### రూమర్స్ నమ్మొద్దు

హైదరాబాద్‌లో నివసించే వారు రద్దీని దృష్టిలో ఉంచుకుని వీలైతే రేపు వచ్చి చేప ప్రసాదం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ సరిపడా చేప ప్రసాదం అందుబాటులో ఉందని, ఎలాంటి పుకార్లను నమ్మవద్దని సూచించారు. ఎన్జీవో సంస్థల వద్ద కూడా పోలీసు భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షీ టీమ్స్, మఫ్టీ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తారని పేర్కొన్నారు. గతంలో జరిగిన కొన్ని ఆరోగ్య అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత కట్టుదిట్టమైన భద్రత, వైద్య సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో కార్యక్రమం జరుగనున్న నేపథ్యంలో భక్తులు పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని సీపీ సజ్జనార్ కోరారు.




న్యూస్ వార్
వార్తా పత్రిక

**సంపాదకీయం...**

# సీమాంధ్ర విజ్ఞులు యోచించాలి

**తెలంగాణలో ఇటీవల జరుగుతున్న ఒకానొక రాజకీయం గురించి ఈ రాష్ట్రంలో నివసిస్తున్న సీమాంధ్ర మూలాలు గల ప్రజలు, విజ్ఞులు ఆలోచించవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో, ఇంకా బయటి ప్రాంతాలలో నివసిస్తున్న వారు కూడా. ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన 2014 నుంచి రెండు రాష్ట్రాల మధ్య అంతా ప్రశాంతంగా ఉంది. పూర్తి సత్సంబంధాలు సాగుతున్నాయి. రెండు రాష్ట్రాల మధ్యనే కాదు తెలంగాణలోని ఇరువురు ప్రజల మధ్య కూడా. ఇది ఎల్లప్పటికీ కొనసాగ వలసిన వాంఛనీయమైన పరిస్థితి. పరస్పర విశ్వాసాలు, అభిమానాలకు బయలు అనుమానాలను, శాంతికి బదులు అశాంతిని ఎవరూ కోరుకోకూడదు. కేవలం చంద్రబాబు నాయకత్వాన గల టిడిపి, పవన్ కళ్యాణ్ నాయకత్వాన గల జనసేన తోపాటు బిజెపి రాజకీయ ప్రయోజనాలకు ఈ ప్రశాంత వాతావరణం, సత్సంబంధాలు బలికాగల ప్రమాదకరమైన సూచనలు కనిపిస్తున్నాయి. కనుక ఇటువంటి రాజకీయం తగదని తెలంగాణలోని సీమాంధ్ర మూలాలు గల ప్రజలు, విజ్ఞులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటు బయటి ప్రాంతాలలో గల సీమాంధ్రులు ఈ ముగ్గురికీ తెలియజెప్పటం అవసరం. పవన్ కళ్యాణ్ ఉదంతం ప్రస్తుతానికి సమసిపోవచ్చు గాక. కాని ఈ ధోరణి కొంత కాలం కిందట మొదలై కొనసాగుతూనే ఉంది. . జనసేన నాయకులు అదే మాట ప్రకటిస్తున్నారు. రాజకీయ కార్యకలాపాల కోసం వారికి స్వేచ్ఛ ఉందని బిజెపి నాయకులు చెప్తున్నారు. దానిని బట్టి ఆ ముగ్గురి లక్షమేమిటో స్పష్టంగా తెలుస్తున్నది.**

మామూలు పరిస్థితులలో, మామూలుగా చూసినపుడు వారి లక్షాలలో ఎవరు ఆక్షేపించగలిగినది ఏమీ ఉండదు. అంతా రాజ్యాంగబద్ధమే. కాని ఇది మామూలు పరిస్థితులలో, మామూలుగా జరుగుతున్న రాజకీయం కాదు. ఆ మాట అందరికీ కనిపిస్తున్నదే. అటువంటపుడు, ఇటువంటి రాజకీయాల ప్రభావం ఎట్లుండేదీ వేరే చెప్పనక్కరలేదు అందువల్ల సీమాంధ్ర ప్రజలు, విజ్ఞులూ ఈ రాజకీయం హానికరమని ఈ ముగ్గురికీ చెప్పవలసిన సమయం వచ్చింది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బిజెపి ఉమ్మడి వ్యూహాల పట్ల తెలంగాణ వారిలో అనుమానాలు, ఒకస్థాయి విమర్శలు కొంత కాలం నుంచే ఉండగా, ఇటీవలి రోజులలో అవి తీవ్రస్థాయికి పెరుగుతున్నాయి. తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలు స్పందించటం మొదలైంది. పట్టణాలనుంచి గ్రామాల వరకు. ఆ విధంగా, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకాలం నాటి వాతావరణం, ఉద్వేగాలు తిరిగి మెల్లమెల్లగా రూపుతీసుకుంటున్నట్లు కనిపిస్తున్నది. విశేషమేమంటే, స్వయంగా అధికార పక్షమైన కాంగ్రెస్ సైతం తీవ్రమైన విమర్శలతో ముందుకొచ్చింది. మొదట ఒక మంత్రి, మరునాడు పిసిసి అధ్యక్షుడు, కొందరు ఎమ్మెల్యేలు గట్టి విమర్శలు చేసారు. ఉద్యమ పార్టీ అయిన బిఆర్ఎస్ సరేసరి కాగా, అనేక ఇతర పార్టీలు, సంస్థలు, ఉద్యమ ప్రముఖులు హెచ్చరికలు చేయటం మొదలైంది. అనగా, గాలి క్రమంగా సుడులు తిరుగుతున్నదన్న మాట. మునుముందు పరిణామాలను బట్టి ఆ సుడిగాలి వేగాన్ని అందుకోగలదు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బిజెపి తమంతట తామే పరిస్థితిని గ్రహించి తమ ప్రణాళికను విరమించుకోవటం ఉత్తమమవుతుంది. తెలంగాణలో అధికారం బిజెపికి లేదు. కాని టిడిపి, జనసేనలకు అధికారం ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. వారెంత ప్రయత్నించినా తెలంగాణలో అధికారానికి రాగల అవకాశం లేదు. ఈ ప్రాంతానికి వారు మేలు చేయవలసిందీ లేదు. అటువంటిపుడు, కేవలం బిజెపికి ఉపయోగపడేందుకు, ఆ క్రమంలో తమ కోసం కూడా ఏవైనా లాభాల కోసం ఇటువంటి రాజకీయం చేయబూనితే, ఆ లక్షాలు నెరవేరటం ఏమోగాని, తెలంగాణ ఆంధ్ర ప్రజల మధ్య సత్సంబంధాలను చెడగొట్టిన వారవుతారు. ఇప్పటికే నదీ జలాల వివాదాలు సాగుతుండటం తెలిసిందే. తమ స్వార్థం కోసం అట్లా చెడగొట్టేందుకైనా వారు సిద్ధపడవచ్చు. కాని అందుకు సీమాంధ్రులు, వారికి చెందిన విజ్ఞులు సిద్ధపడతారా అన్నది ప్రశ్న. సిద్ధపడరాదన్నది సూచన. ఉద్యమం జరిగిన కాలంలో వారికి ఇక్కడ, సీమాంధ్ర ప్రాంతంలో పలు అనుమానాలు ఉండిన మాట నిజం. తెలంగాణ ఏర్పడిన తర్వాత కొద్ది నెలల పాటు కూడా అదే స్థితి కొనసాగి, ఆ వెనుక వేగంగా తగ్గిపోయింది. అందుకు ఒక కారణం అప్పటి ప్రభుత్వం, అధికార పక్షం అనుసరించిన విధానాలు కాగా, తెలంగాణ సమాజం సైతం ఆవగింజంతైనా వేరు భావనలు చూలేదు. ఈ సమాచారాలు ఈ ఆధునిక టెలికమ్యూనికేషన్లు, అనునిత్యపు రాకపోకల కాలంలో ఎప్పటికపుడు సీమాంధ్రకు చేరుతుండినందున ఇరువురి మధ్య పరస్పర విశ్వాసాలు మొదలై బలపడ్డాయి. బిఆర్ఎస్ తర్వాత కాంగ్రెస్ వచ్చినా ఇందులో ఎటువంటి మార్పులేదు. రెండు ప్రాంతాల వారి మధ్య వివాహ సంబంధాలు పెరుగుతుండటం ఇందుకొక ముఖ్యమైన ఉదాహరణ. తెలంగాణలో సీమాంధ్రుల ఆర్థిక కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతూ మునుపటి కన్నా కూడా పెరుగుతున్నాయనేది అందరూ గుర్తించిన విషయమే గనుక వేరే చెప్పనక్కరలేదు. ఇంకా చెప్పాలంటే, ఉద్యమ సమయం తర్వాత దాదాపుగా ఒక కొత్తతరం ఉనికిలోకి వస్తున్న స్థితిలో, అప్పటి విషయాలు మరుగునపడుతున్నాయి కూడా. మరిన్ని కనుగొనండి ఆధ్యాత్మిక కంటెంట్ తాజా వార్తలు సేవ లైఫ్ స్టైల్ ఈ మార్పులతో అవి సృష్టిస్తున్న సత్సంబంధాలు, ప్రశాంత వాతావరణం, పరస్పర సహకారాలతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బిజెపిల అధికార రాజకీయ వ్యూహాలకు నివిత్తం లేకపోవచ్చు గాక. ఇటువంటి శక్తులు తమ ప్రయోజనాల కోసం ఎవరి మధ్య ఎటువంటి చిచ్చు అయినా పుట్టించేందుకు సర్వదా సిద్ధంగా ఉంటారు గనుక. కాని సాధారణ ప్రజలు, విజ్ఞులు అందుకు సిద్ధపడరు. వారు కోరుకునేది ప్రశాంత జీవితం, సత్సంబంధాలు, సహకారాలు. అవి తెలంగాణలో దశాబ్దానికి పైగా కనిపిస్తున్నపుడు, తాము స్వయంగా అనుభవిస్తున్నపుడు రాజకీయ స్వార్థపరులకోసం అదంతా భంగపడేందుకు వారు అంగీకరిస్తారా? అట్లా భంగపరిచే లక్షణాలను ఈ మూడు శక్తులు ప్రదర్శిస్తున్నాయి. వారిని నిలవరించే ప్రయత్నం ఉభయ రాష్ట్రాలతోపాటు బయటి ప్రాంతాలలో కూడా ఉన్న సీమాంధ్ర ప్రజలు, విజ్ఞులు చేయాలి. ఆ పని చేయకపోవటం వల్ల, మౌనం దాల్చినా, నిష్క్రియాపరంగా ఉన్నా, ముగ్గురి చేష్టలు మరింత అవాంఛనీయంగా సాగుతాయి. అందువల్ల అంతిమంగా ఎవరికి కలిగే లాభం ఏమీ లేకపోగా అందరికీ నష్టాలు ఎదురవుతాయి. మరిన్ని కనుగొనండి జిల్లా వార్తలు వీడియో వార్తలు తెలంగాణ వార్తలు ఈ ముగ్గురి పథకంలోని మూలశక్తి బిజెపి అని గ్రహించేందుకు పెద్ద పాండిత్యం అక్కర లేదు. మిగిలిన ఇద్దరు ఆ శక్తి చేతిలో కీలుబొమ్మలవలే ఆడుతున్నారు. ఉత్తరాదినంతా జయించిన బిజెపికి దక్షిణాది మొదటి నుంచి కొరకరాని కొయ్యగా మిగిలింది. కర్నాటకలో కొంత బలం సంపాదించటం మినహా మరెక్కడా ఏమీ చేయలేకపోతున్నారు. మొన్నటి తమిళనాడు, కేరళ ఎన్నికలు కూడా అదే నిరూపించాయి. తాము ఎప్పటికైనా దక్షిణాదిని గెలవాలని, అందుకు ముఖద్వారం తెలంగాణ అని బిజెపి స్వయంగా ప్రకటించింది. అందుకోసం చేసిన




ప్రయత్నాలేమీ ఇంతవరకు నెరవేరలేదు. మామూలుగా ఆలోచించినపుడు ఒక పార్టీ స్వంత కృషి ప్రజాదరణను పెంచుకుని బలపడి అధికారానికి రావాలి. కాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గాని, 2014 నుంచి రెండు తెలుగు రాష్ట్రాలలో గాని వారు ఆ దిశలో స్వయంగా సాధించింది లేదు. అందుకు కారణాలు ఏమిటనే చర్చ అప్రస్తుతం గాని, జరిగింది లేదన్నంతవరకు మాత్రం కనిపిస్తున్నదే.తమ లక్షం వైపు రాజమార్గంలో వెళ్లలేని వారు అడ్డదారుల వ్యూహాన్ని వెతుకుతారు.

# దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన బిజెపి

### కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో దేశ సంపద

### దిగజారుతున్న పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు

### కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా 9న సిపిఎం దేశవ్యాప్త నిరసనలు

**రాజమహేంద్రవరం,**

దేశ ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన పేపర్ లీకేజీలు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక హక్కులపై దాడులకు వ్యతిరేకంగా జూన్ 9న దేశవ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. సిపిఎం తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన ఓ సమావేశం శనివారం సిపిఎం కార్యాలయంలో జువ్వల రాంబాబు అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథి గా పాల్గొన్న వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు. సంపద కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, పేదలు మరియు మధ్యతరగతి ప్రజల జీవన పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేని స్థాయికి చేరుకుందని, కోట్లాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడంలో ప్రభుత్వం
విఫలమైందని, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో బలహీనపరుస్తోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని, వివిధ ప్రవేశ, ఉద్యోగ పరీక్షల్లో వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలు పరీక్షా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీశాయని అన్నారు. లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాలపాటు శ్రమించి



పరీక్షలకు సిద్ధమవుతుంటే, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, ఎనిమిది గంటల పని విధానాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. కార్మికులు సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి విస్తృత ఐక్య పోరాటాలు అవసరమని అన్నారు.ప్రజల జీవన సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలను విభజించే రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ప్రజల అసలు సమస్యలైన ఉపాధి, విద్య, వైద్యం, ధరల నియంత్రణ వంటి అంశాలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి టి అరుణ్ మాట్లాడుతూ ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేపర్ లీకేజీలు, కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జూన్ 9న నిర్వహించే నిరసన కార్యక్రమాలలో ప్రజలు, యువత, విద్యార్థులు, కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆంధ్రా పేపర్ లిమిటెడ్ కడియం యూనిట్ లో యాజమాన్యం నిరంకుశ వైఖరి కారణంగా 1200 మంది పర్మినెంట్ కాంట్రాక్టు కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం చేయాలని కోరారు. సమావేశం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి పవన్, పి తులసి, జిల్లా కమిటీ సభ్యులు సుందర బాబు, పూర్ణిమ రాజ్, ఎస్ ఎస్ మూర్తి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

### చండూరు మున్సిపల్ పరిధిలో మూడవరోజు

# వార్డు సభల నిర్వహణ







**చండూర్ మే 8 (న్యూస్ వార్ )**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక "పర్యావరణ వారోత్సవము" కార్యక్రమములో భాగంగా మూడవ రోజు వార్డుసభ సమావేశాలు ఈ రోజు 1 వార్డు మరియు 7వ వార్డులు లింగమయ్య గుడి వద్ద , 4వ మరియు 5వ వార్డులు అంగడిపేట మల్లన్న గుడి దగ్గర అలాగే 3వ వార్డు లకినేనిగుడెం రామాలయం వద్ద సంబందిత వార్డు కౌన్సిలర్స్, కో-ఆప్షన్ మెంబర్స్ మరియు వార్డు ఆఫీసర్స్ అద్వర్యంలో వార్డు సభలు నిర్వహించారు. ఈ వార్డు సమావేశాల్లో మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు అంగడిపేట వార్డు సభలో మాట్లాడుతూ, "ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు ప్రతి పేద వాడికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు జాబితాలో ప్రతి పేదవాడు లబ్ది పొందేలా చూస్తామని చూస్తామని తెలియజేసారు. వార్డు పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాద్యత అని ఆయన గుర్తుచేసారు. తాగునీటి సంరక్షణ, వర్షపు నీటి సేకరణ, డ్రైన్ల శుభ్రత, రహదారుల నిర్వహణ, వీధి దీపాల సక్రమ నిర్వహణ వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సహకారంతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి, నిరంతరం కృషి చేస్తామని అలాగే చండూరు పట్టణ అభివృద్ధికి పట్టణ ప్రజలు అందరు సహకరించాలని ఆయన కోరారు. సంబందిత వార్డు సభలలో ఆయా వార్డు కౌన్సిలరర్స్ మాట్లాడుతూ, వార్డు పరిశుభ్రత మరియు ప్రజలకు కావాల్సిన కనీస సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, రాబోవు వర్షాకాలమును దృష్టిలో ఉంచుకొని వార్డులలో కంపచెట్ల తొలగింపు, విధిదీపాల ఏర్పాటు పూర్తి చేస్తామని తెలియజేసారు అలాగే కాలువల్లో చెత్త వేయకూడదు అని, ప్రజలు కూడా పరిశుభ్రత విషయంలో భాద్యతగా ఉండాలని, భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు ప్రతి ఇంట్లో ఏర్పాటు చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమాలలో, 1వ వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారిచంద్రశేఖర్, 3వ వార్డు కౌన్సిలర్ సామ సుజాతయాదవరెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ జెల్ల ధనమ్మశ్రీనివాస్ , 5వ వార్డు కౌన్సిలర్ కొన్రెడ్డి మధు, 7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మవెంకన్న మున్సిపల్ మేనేజర్ జి. రాములు, కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళమారయ్య, మొగుదాల సత్తమ్మవెంకన్న, షేక్ ఖలీల్, షేక్ సలీమా షరీఫ్ , వార్డ్ ఆఫీసర్స్ జి. శ్రీరాములు, ఎ. జగన్, బి. సాయిరాం, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ యమ్. అరవింద్ రెడ్డి, బిల్ కల్లెక్టర్స్, వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రిషియన్స్, ఆర్ పి లు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



న్యూస్ వార్
వార్తా పత్రిక

# ధర్మోజి గూడెంలో ధాన్యం నిల్వ గోదాం ప్రారంభం



చౌటుప్పల్ మే 8 (న్యూస్ వార్ )

మండలంలోని ధర్మోజిగూడెం గ్రామంలో ధాన్యం నిల్వ కోసం నూతన గోదాంను చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గ్రామ సర్పంచ్ జువ్వి నర్సింహ్మాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటూ. అండదండగా ఉంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతున్నాయని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలుగా నూతన గోదామును కూడ ప్రారంభించామన్నారు. ఈ గోదాం సామర్థ్యం దాదాపు లక్ష ధాన్యం బస్తాలు వరకు ఉంటుందన్నారు. త్వరలోనే ధాన్యం కొనుగోలు పూర్తవుతాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, ఐతరాజు లింగస్వామి, ఊదరి స్వామి, ఐతరాజు శివ, ఏపీఎం యాదయ్య, జీపీవో గాలయ్య, బద్రి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్, ధరల పెంపు తో ప్రజలపై పెను భారం



చౌటుప్పల్ మే 8 (న్యూస్ వార్ )

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో దేశ ప్రజలపై మోడీ సర్కార్ పెనుబారం మోపుతుంధని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్ అన్నారు సోమవారం రోజున సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి జాంగిర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తికాగానే డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచి ప్రజల ను మరోసారి మోసం చేసిందని అన్నారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరల పెరుగుదల వల్ల అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని అన్నారు. నిత్యవసర ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్–ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్, గ్యాస్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అని విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం అని పదే పదే ప్రకటించినది అని గుర్తు చేశారు. ఫలితాలు వచ్చిన నెల రోజులలో ఇప్పటికీ మూడు దఫాలుగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం ఎన్నికల కోసం మోడీ అబద్ధాలు చెబుతున్నారని ప్రజలు భావిస్తున్నారని, ఇది విశ్వాస ఘాతకం, అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు రాగిరికిష్టయ్య గడ్డం వెంకటేశం మండల నాయకులు బోయ యాదయ్య పొట్ట శ్రీనివాసు బోధస్ వెంకటేశం కొండే శ్రీశైలం కొంతం సుశీల చెరుకు లక్ష్మమ్మ చీరిక అలివేలు పగిళ్ల శశిరేఖ యాట బాలరాజు శాఖ కార్యదర్శిలు రత్నం శ్రీకాంత్ కొంతం శ్రీనివాస్ రెడ్డి, నేరేడు మహేష్ జక్కిడి రమణారెడ్డి మానే సాలయ్య పల్లె సత్యం బోదాస్ స్వాతి ఉప సర్పంచ్ వార్డు మెంబర్ పాలమాకుల పుష్ప నక్క జయసుధ జంగం వెంకటమ్మ సంజీవ రమేష్ పార్టీ నాయకులు యాట ముత్యాలు రమేష్ జంగం అంజయ్య ఫకీర్ పెంటారెడ్డి చెరుకు అంజయ్య ఎస్.కె మదర్ వెంకటేశం పాల్గొన్నట్లు. మండల కార్యదర్శి గంగాదేవి సైదులు పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

# తొలకరితో పులకరించిన నాంపల్లి

నాంపల్లి మే 3 (న్యూస్ వార్ )

మృగశిర కార్తె ప్రవేశిస్తూనే నాంపల్లి మండలంలో ఈరోజు కురిసిన వర్షంతో రైతుల్లో ఆనందం వెల్లి విరిసింది. గత కొన్ని రోజులుగా ఎండలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ వర్షం చల్లదనాన్ని తీసుకు రావడంతో పాటు ముఖ్యంగా రైతులు సేద్యానికి సిద్ధమౌతున్నారు. ఈ వర్షాంతో విత్తనాలు నాటడానికి భూమి అనువుగా మారిందని వ్యవసాయం పనులు పుంజుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ఈ ఎల్ వి భాస్కర్ పాఠశాల పునర్నిర్మానంతో బడిబాట కార్యక్రమానికి విశేష స్పందన

## అల్లందేవిచెరువులో 28 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరిక

నారాయణపురం మే 8 (న్యూస్ వార్ )



అల్లందేవిచెరువు గ్రామంలో ఈఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో నిర్మాణంలో ఉన్న నూతన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికలను పెంపొందించేందుకు ఈరోజు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకసేన ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలువురు ప్రజాప్రతినిధులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళా సంఘాల నాయకులు మరియు గ్రామ పెద్దలు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను కలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, ఆధునిక వసతులు, విద్యార్థులకు లభించే ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించగా,ఒక్కరోజే 28 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పొందడం ఆనందకర విషయమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సేవకుడు,బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను పొందాలనే లక్ష్యంతో మన గ్రామంలో గతంలో ఉన్న ఒకే గది ఒకే ఉపాధ్యాయుడు ఉండడం వలన స్తోమత లేని వారు కూడా అప్పులు చేసి మరి పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్న తరుణంలో మేము అలందిచారు గ్రామంలో ఎప్పటికైనా ఐదు తరగతి గదులతో కూడిన పాఠశాలను నిర్మాణం చేపట్టాలని దృఢ సంకల్పంతో ఈ ఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ దృష్టికి తీసుకువెళ్లగానే ఆయన సానుకూలంగా స్పందించి సహృదయంతో మన గ్రామంలో పాఠశాలను నిర్మిస్తున్నందుకు గ్రామ ప్రజలందరికీ తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు, ప్రభుత్వ పాఠశాలను ఆదర్శ విద్యాలయంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవిత స్వామి యాదవ్ పాలకవర్గ సభ్యులు వంటల సువర్ణ గణేష్ యాదవ్, సుర్వి లింగస్వామి గౌడ్, గుండు లింగస్వామి గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్, పాఠశాల చైర్మన్ సుర్వి అలివేలు, మహిళా సంఘాల నాయకురాలు సుర్వి పారిజాత, అంతటి సురేష్ గౌడ్, గ్రామ పెద్దలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చౌటుప్పల్ లోని వివిధ వార్డులో వార్డు సభల నిర్వహణ

## మున్సిపాలిటీని మోడల్ సిటీగా మార్చడమే లక్ష్యం- చైర్మన్ మోగదాల పావని రమేష్

చౌటుప్పల్ మే 8 (న్యూస్ వార్)





పురపాలక సంఘం పరిధిలో “ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక” లో భాగంగా వివిధ వార్డుల్లో వార్డు సభలను మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మోగదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎన్. వెంకటేశ్వర నాయక్ ఆధ్వర్యంలో ఆయా వార్డుల కౌన్సిలర్ల అధ్యక్షతన ఈ సభలు జరిగాయి. వివిధ ప్రభుత్వ శాఖల (లైన్ డిపార్ట్‌మెంట్స్) సమన్వయంతో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. 8వ వార్డులో రోడ్లపై ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపు, ఇళ్ల కప్పులకు దగ్గరగా ఉన్న విద్యుత్ వైర్ల సమస్యలపై ప్రధానంగా చర్చించారు. లక్కారం వాస్తవ్యులకు గతంలో ఉన్న బస్ స్టాప్‌ను పునరుద్ధరించాలని, అలాగే వార్డులో యువత గంజాయి బారిన పడకుండా చూడాలని పోలీస్ మరియు సంబంధిత శాఖల అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇచ్చారు. 17వ వార్డు సభలో ప్రధానంగా మహిళల కోసం ఒక మహిళా భవన నిర్మాణం చేపట్టాలని మహిళలు కోరారు. 20వ వార్డు సభలో బంగారుగడ్డ లోని స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని వార్డు కౌన్సిలర్ హన్ను మున్సిపల్ చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. వార్డు సమావేశాలను ఉద్దేశించి వివిధ శాఖల అధికారులు ప్రజలకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా కమిషనర్ శ్రీ ఎన్. వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ ప్రజలు చెత్తను మున్సిపల్ చెత్త ఆటోకు మాత్రమే ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా బహిరంగ ప్రదేశాల్లో, రోడ్ల ఇరుపక్కలా, డ్రైనేజీలలో చెత్త వేస్తే రూ. 500 నుండి రూ. 5000 వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.డాక్టర్ కాటమరాజు మాట్లాడుతు వర్షాకాలం ఆరంభవుతున్నందున ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తడి–పొడి చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా కేవలం మున్సిపల్ చెత్త ఆటోలకే ఇవ్వాలని సూచించారు. ఎస్సై. కృష్ణ మాట్లాడుతూ యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇళ్ల యజమానులు ఇతర రాష్ట్రాల వారికి ఇళ్లు అద్దెకు ఇచ్చేటప్పుడు వారి ఆధార్ కార్డు మరియు ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అలాగే జిపిఓ ధనమ్మ మున్సిపాలిటీలో సెన్సస్ (జనగణన) కొరకు వచ్చే టీచర్లకు ప్రజలు సహకరించాలని, ఓటు హక్కు లేని వారు నమోదు చేసుకోవాలని, ఓటు మ్యాపింగ్ పూర్తి చేసుకోవాలని. ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోని వారు త్వరగా దరఖాస్తు చేసుకోవాలనికోరారు.

### ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉంటాను- చైర్మన్

చైర్‌పర్సన్ శ్రీమతి మోగదాల పావని రమేష్ గౌడ్ వివిధ వార్డుల్లో జరిగిన సభల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయావార్డులోని ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకురాగా అసమస్యల పరిష్కారానికి నేరుగా సమాధానం ఇచ్చారు. తాను ప్రతిరోజూ ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని, ప్రజలు ఏ సమస్య ఉన్నా నేరుగా వచ్చి కలవవచ్చని తెలిపారు. పలు వార్డుల్లో ప్రజలు ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, పారిశుధ్య సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారనితాను వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. చౌటుప్పల్‌ను మోడల్ సిటీగా మార్చేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ వార్డు సభలల్లో 8వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, 16వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి బత్తుల జయమ్మ దాసు, 17వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి చింతల ఉమామహేశ్వరి సాయిలు, 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్, 20వ వార్డు కౌన్సిలర్ హన్ను మహమ్మద్, కో–ఆప్షన్ సభ్యులు పస్తం గంగారంకో–ఆప్షన్ సభ్యులు మహమ్మద్ బాబా షరీఫ్, షేక్ నాబీబీ జానీ బాబా, ఈ వార్డు సభల్లో హెల్త్ ఆఫీసర్ అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, పోలీస్ సి.ఐ., వ్యవసాయ శాఖ ఏఈఓ మరియు ఎలక్ట్రికల్ అధికారులు హాజరయ్యారు.వీరితో పాటు మున్సిపల్ ఆర్వో అంజయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వాడు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది,మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, కానుగుల వెంకటయ్య, బండారు నరసింహ, షాదీఖానా చైర్మన్ కరీం, ఎజాస్ పాషా, ఎండీ పాషా, ఖలీల్, ఆవుల యేసు వార్డు ప్రజలు, మహిళలు మరియు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధరల పెరుగుదలకు నిరసనగా సిపిఐ ధర్నాను జయప్రదం చేయండి.

చౌటుప్పల్ మే 8 (న్యూస్ వార్ ) బిజెపి పాలనలో సామాన్యుని బతుకు భారంగా మారిందని, వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. అధిక ధరల పెరుగుదలను నిరసిస్తూ ఈనెల 10 న కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమం కరపత్రాలను నేడు చౌటుప్పల్ సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చేదిన్ వస్తాయని చెప్పి సామాన్య మధ్యతరగతి కుటుంబాల జేబులకు చిల్లులు పెడుతున్నారని, కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు పన్ను రైతులు ఇస్తున్న బిజెపి ప్రభుత్వం, సామాన్యులపై మాత్రం పన్నుల భారం వేస్తూ ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైందని, సామాన్య మధ్యతరగతి కుటుంబాల ఆదాయాల్లో పురోగతి లేదు కానీ ఖర్చులు మాత్రం విపరీతంగా రెట్టింపవుతున్నాయని, దేశంలో పేదరికం నిరుద్యోగం పెరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినటువంటి వ్యవహరిస్తుందని, ఎన్నికల సమయంలో ఎలాంటి ధరలు పెంచకుండా, ఎన్నికలు ముగియగానే నెలలో మూడుసార్లు పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు పెంచడం దేశ ప్రజల్ని మోసం చేయడమె అని అన్నారు. ధరల పెరుగుదల పరిస్థితులను ఆసరా చేసుకుని బ్లాక్ మార్కెట్ చేస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నటువంటి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, ఏఐటీయూసీ పిల్లి శంకర్, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్,టంగుటూరు రాములు, దాసరి అంజయ్య,బద్దుల సుధాకర్,దాసరి యాదయ్య,ఉబ్బు సుదర్శన్, కృష్ణ, శంకర్ బాబు, మనోహర్, చింటు తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,